అంబేడ్కర్ స్ఫూర్తిగా సీఎం జగన్ పాలన

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని నియోజకవర్గంలో పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పాల్గొని రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పించారు.

మధురవాడ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ కుడితి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకు అన్నింటా 80 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని అన్నారు. 6వ వార్డు యువజన విభాగం నాయకుడు రాయిన సాయి అవంతికి అంబేడ్కర్ మైనపు బొమ్మను బహూకరించారు. కార్యక్రమంలో జెడ్పీ కనకమహాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పెంద్ర అప్పన్న, భీమిలి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఇన్‌చార్జి సియాద్రి కనకరాజు, ఎన్. బాబ్జి, బెల్లాపు పాపారావు, వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, అల్లాడ లింగేశ్వరరావు, వాండ్రాసి రవికుమార్, పోతిన ఎల్లాజి, అవతార్ సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

- పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగోతి సూర్యప్రకాశరావు, ప్రదీప్‌కుమార్, వాంబేకాలనీలో బీజేపీ విశాఖ పార్లమెంటరీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు యండ అప్పారావు, సీపీఎం, సీపీఐ తదితర పార్టీల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు.

కొమ్మాదిలో:

జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాదిలో ఎస్సీ సెల్ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి సియాద్రి కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని కొనియాడారు. అనంతరం ఇక్కడ సుమారు 3 వేల మందికి అన్న సంతర్పణ నిర్వహించారు. దీనిని కనకరాజు, బొట్ట అప్పలరాజు, గుంటబోయిన శ్రీనివాస్ యాదవ్, సియాద్రి పైడితల్లి తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో వరలక్ష్మి, గుంటబోయిన సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

4, 8 వార్డుల్లో..

కొమ్మాది: అంబేడ్కర్ జయంతి శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్, ఎండాడ ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, చెన్నాదాసు, ఉప్పులూరు గోపి, మాదు చంటి, చెట్టిపల్లి గోపి, చిల్లా శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడ, సోమన్నపాలెం ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు నివాళులు అర్పించారు.



జోనల్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఇతర నాయకులు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద..

భీమునిపట్నం: ఎమ్మెల్యే ముత్తంశెట్టి క్యాంపు కార్యాలయం వద్ద మూడవ వార్డు వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపర్తి సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, కొండబాబు, కదిరి ఎల్లాజి పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో రెల్లివీధి సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత నివాళులు అర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. చేపలుప్పాడ వద్ద ఐహ్యా చిల్డ్రన్స్ హోంలో వ్యవస్థాపకులు తామరపల్లి అమిత రాయల్, లావణ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లో శుక్రవారం పునః ప్రతిష్ఠించిన అంబేడ్కర్ విగ్రహాన్ని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. తన సొంత నిధులతో అంబేడ్కర్ విగ్రహాలను నిర్మిస్తానన్నారు. ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు పాల్గొన్నారు. పెంట ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఉత్తరాంధ్ర నాయకుడు దేవరపల్లి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. పాండ్రంగిలో కొత్తపల్లి సత్యనారాయణ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మధురవాడ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని పలువురు చిన్నారులు ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేపట్టి ర్యాలీ నిర్వహించారు. రేవళ్లపాలెం రోడ్డులోని అమ్మఒడి బాలల సంరక్షణ కేంద్రం నుంచి అమ్మఒడి, ఆకర్ బాలబాలికలు జోనల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ దీనబంధు, డాక్టర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సీహెచ్ విశాలాక్షి, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఎం. శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాలనీలో..

జీవీఎంసీ 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు వంకర అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతులురావు తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వార్డు మహిళా అధ్యక్షురాలు బండారు శివలక్ష్మి, ఆర్. కొండమ్మ, దేవ పాల్గొన్నారు.

భీమిలి అర్బన్, రూరల్ పరిధిలో..

తగరపువలస: వైఎస్సార్‌సీపీ ఒకటో వార్డు ఎస్సీసెల్ ఆధ్వర్యంలో సిమ్మల ప్రసన్న విల్సన్‌పేటలో అన్నదాన కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్పొరేటర్ అక్కరమాని పద్మ, వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు జీవీ రమణ, ఉప్పాడ నాగేశ్వరరావు, పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంబేడ్కర్ కూడలి, కార్మికవాడలో బాబాసాహెబ్ విగ్రహాలకు నివాళులు అర్పించారు.



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- రెండోవార్డు మామిడిపాలెంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, తెడ్లాపు అప్పలరాజు, నీలాపు సురేష్‌రెడ్డి అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు. ఒకటోవార్డు శ్రీనగర్‌లో పందిరి విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.
- అంబేడ్కర్ కూడలిలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీఎన్ మాధవ్, నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, శీరపు రామలక్ష్మి, అయినాడ మాధవ పాల్గొన్నారు. సంగివలస అనిల్ నీరుకొండ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

భీమిలి మండలంలో..

తాళ్లవలస పంచాయతీ ఎస్సీ కాలనీలో సర్పంచ్ బోని జగ్గమ్మ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వాడ్ర అప్పలసూరి, బోని సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు. మజ్జివలస పంచాయితీలో రమాబాయి అంబేడ్కర్ సేవాసంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అమనాం పంచాయతీలో దళిత కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పతివాడ రాంబాబు, సామంతుల సత్తిరాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

అసమానతలపై అలుపెరుగని పోరాటం

ఆనందపురం : సమాజంలో అసమానతలు తొలిగించేందుకు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని రామవరంలో సీనియర్ నాయకుడు కాకర్లపూడి వరహాలరాజు సొంత నిధులతో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పార్టీ సీయూసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



మధురవాడలో ప్లకార్డులతో చిన్నారుల ర్యాలీ

- వేములవలసలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.
- పెద్దిపాలెంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ రామచంద్రరావుని నాయకులు సన్మానించారు.
- గంభీరంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ బొట్టా ధనలక్ష్మి అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు.
- వేములవలసలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించి పారిశుధ్య కార్మికులు, పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ప్రభుదాసు, జంగంజోషి పాల్గొన్నారు.
- వేములవలస జంక్షన్‌లో గుడిలోవ విజ్ఞాన్ విహార్, ఆర్‌ఎస్ఎస్ ప్రతినిధుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని బాలి రవి, డివిఎల్ సావిత్రి నిర్వహించారు.

వీఎంఆర్‌డీఏలో..

దొండపర్తి: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 132వ జయంత్యుత్సవాన్ని కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి సి.హెచ్.రంగయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేనేజర్ పి.హేమంత్‌కుమార్, పరిపాలన అధికారులు లక్ష్మీనారాయణ, నాగభూషణ్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాదిలో అన్న సంతర్పణను ప్రారంభిస్తున్న కనకరాజు, అప్పలరాజు తదితరులు



అంబేడ్కర్ కూడలిలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్ నివాళులు



పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పద్మనాభంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విల్సన్‌పేటలో అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

క్లుప్తంగా

ప్రజా సమస్యలపై వామపక్షాల పాదయాత్ర



తగరపువలస కూడలిలో పాదయాత్ర చేస్తున్న వామపక్షాల నాయకులు

తగరపువలస: ప్రజాసమస్యలపై శంఖారావం సందర్భంగా శుక్రవారం కార్మికవాడలో వామపక్షాల నాయకులు పాదయాత్ర చేపట్టారు. ముందుగా చిట్టివలస సిటూ కార్యాలయం నుంచి అంబేడ్కరు కూడలి మీదుగా బైపాస్ రోడ్డు, ప్రధాన రహదారి, జ్యూట్‌మిల్లు ఏరియాలలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా నాయకులు అల్లు బాబూరావు, ఆర్.ఎస్.ఎన్.మూర్తి, కె.నాగరాణి తదితరులు మాట్లాడుతూ బీజేపీ దివాళాకోరు విధానాలకు స్వస్తి పలకాలన్నారు. ప్రయివేటకరణ నిలిపివేసి ప్రజాసంక్షేమ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కానూరి రాంబాబు, రవ్వ నరసింగరావు, కర్రి రాము, నీలాతి రాము, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ కొండబాబు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ బ్లాక్ లెవెల్ హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్‌పై అవగాహన నిర్వహించారు. ముందుగానే గుర్తిస్తే ప్రాణాపాయం నుండి బయట పడవచ్చు అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జైభీమ్ యూత్ క్రికెట్ టోర్నీ విజేత రాజలింగంపేట



విన్నర్స్, రన్నర్స్ జట్లతో సర్పంచ్ శ్రీనివాసరావు

తగరపువలస: భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా జైభీమ్ యూత్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్స్‌గా రాజలింగంపేట, రన్నర్స్‌గా రేఖవానిపాలెం జట్లు నిలిచాయి. నిర్వాహకులు సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు చేతుల మీదుగా వీరికి రూ.5వేలు, రూ.3వేలు నగదు బహుమతులు అందించారు. వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ర్యాలీ



తగరపువలసలో ర్యాలీ చేస్తున్న పారిశుధ్య కార్మికులు

తగరపువలస: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ భీమిలి పారిశుధ్య కార్మికులు సిటూ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారిపై శుక్రవారం ర్యాలీ చేపట్టారు. కనీస వేతనం అమలు చేయడంతో పాటు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ర్యాలీలో సిటూ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడు, డాక్టర్ అప్పారావు, పారిశుధ్య కార్మికుల ప్రతినిధులు జలగడుగుల సురేష్, ముక్కి శ్రీను, గోవింద్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

తగరపువలస: భీమిలి మండలం తాళ్లవలసలో శుక్రవారం చిట్టివలస అగ్నిమాపక శాఖాధికారి జి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించి వారోత్సవాల ఉద్దేశ్యాన్ని ఆయన ఆహూతులకు వివరించారు. ప్రమాదాల నివారణకు ఎల్లప్పుడు ప్రతిచోట అప్రమత్తత అవసరమన్నారు. అగ్ని ప్రమాదాలపై వారం రోజుల పాటు ప్రభుత్వ విద్యాసంస్థలు, అపార్ట్‌మెంట్లు, కూడళ్లు, పెట్రోల్ బంకుల వద్ద ప్రజలకు అవగాహన కలిగిస్తామన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు ఎల్లప్పుడు తాము సిద్ధమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దివీస్ లేబరేటరీ భద్రతాధికారి చంద్రశేఖర్ పాల్గొని కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మన్ జి.ఎస్.ఎక్.రెడ్డి, పి.వెంకటరావు, కె.చక్రవర్తి, డ్రైవర్ కమ్ ఆపరేటర్లు సీహెచ్‌వీఆర్ మూర్తి, బి.రామకృష్ణ, సిబ్బంది జి.జగన్నాథరావు, బి.బంగార్రాజు, సీహెచ్ ఎస్ఎన్‌వీమూర్తి, కె.సురేష్, జి.శ్రీను, సీహెచ్ విజయభాస్కర్, బి.రాము, తిరుపతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పేద విద్యార్థినికి ఫ్యాబ్ ఆర్థిక సాయం



కావ్యకు సాయం అందిస్తున్న ఫ్యాబ్ ప్రతినిధులు

భీమునిపట్నం: భీమిలిలోని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫ్యాబ్) ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. తగరపువలసలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న పూతి కావ్య ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న సభ్యులు ఆమెకు చేయూతనిచ్చారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ అధ్యక్షుడు కోట మల్లికార్జునరావు ద్వారా రూ. పది వేలు అందించారు. కార్యక్రమంలో ఫ్యాబ్ సభ్యులు సన్నీ కాళ్ల, ముసునూరి సూర్య శ్రీనివాస్, మారోజు గోపి, దేవానంద్, కందివలస నరేంద్రకుమార్, మహేష్, అప్పారావు, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిలిచిన బస్ సర్వీస్ .. ప్రయాణికుల అవస్థలు

తగరపువలస: తగరపువలస నుంచి ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నడిచే 888 సిటీబస్సు శుక్రవారం అర్ధంతరంగా నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వ్యాపారులు, ప్రజలు ఆటోలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ రెండు పట్టణాల మధ్య ప్రతి రోజూ మూడు బస్సులు విద్యార్థులు, ఉద్యోగస్తులు, సచివాలయ సిబ్బంది, వ్యాపారస్తులు, రైతులకు అందుబాటులో ఉంటాయి.

అంబేడ్కర్ జయంతి కారణంగా సెలవు దినం కావడంతో మూడు సిటీ సర్వీసులను కూడా నిలిపివేశారని ప్రయాణికులు ఆరోపించారు. తాత్కాలికంగా ఈ బస్సుల రద్దు కారణంగా అనకాపల్లి, సబ్బవరం, చోడవరం మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు, వ్యాపారస్తులు ఇబ్బందులు పడి నాలుగైదు ఆటోలను ఆశ్రయించవలసి వచ్చింది. ప్రతీసారి చిన్న సాకులు చూపించి మద్దిలపాలెం అనకాపల్లి డిపోలకు చెందిన ఈ 888 బస్సులు నిలిపివేయడం వలన తగరపువలస–పెందుర్తిల నడుమ పాక్షికంగా తిరిగే 55టీ బస్సులను ఆశ్రయించినా తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా 888 బస్సు నడిచేలా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



తగరపువలస-అనకాపల్లి పట్టణాల మధ్య నడిచే 888 సిటీబస్సు

వెల్‌నెస్ కేంద్రాల ద్వారా ఆధునిక వైద్య సేవలు

ఆనందపురం : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ కేంద్రాల ద్వారా ఆధునిక వైద్య సేవలు అందుతున్నాయని గిడిజాల సర్పంచ్ షిణగం అప్పలరాజు అన్నారు. కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య మేళా ఏర్పాటు చేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్‌నెస్ కేంద్రాల ద్వారా ప్రసూతి, నవజాత, శిశు సంరక్షణ, గర్భ నిరోధక సేవలతో పాటు కంటి సంరక్షణ, చెవి, ముక్కు, గొంతు సమస్యలకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులను అందజేస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, పంచాయతీ కార్యదర్శి రామారావు, సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకుడు సన్యాసిరావు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



గిడిజాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు

అప్పులు తీర్చలేక యువకుడి ఆత్మహత్య

పీఎం పాలెం: రుషికొండ సమీపంలోని సముద్రంలో పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పులపాలు కావడమే దీనికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాలు.. మద్దిలపాలెం కృష్ణా కాలేజీ ప్రాంతానికి చెందిన బోటు పంచముఖేశ్వరరావు ప్రైవేటు సంస్థలో ఉద్యోగి. ఆయన కుమారుడు బోటు హరీష్ (27) విద్యావంతుడు. గతంలో నగరంలో చేసిన అప్పులపై పట్టణ 3వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. కుమారుడు చేసిన అప్పులను తండ్రి సుమారు రూ.15 లక్షల వరకు తీర్చాడు. ఆ తర్వాత ఉద్యోగం నిమిత్తం హరీష్‌ను హైదరాబాద్‌కు పంపించారు. అక్కడ కూడా చేతికి అందిన కాడికి హరీష్ అప్పులు చేశాడు. దాంతో అప్పులిచ్చిన వారి ఒత్తిడి అధికమయింది. నాలుగు రోజుల కిందట నుంచి సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉంది. శుక్రవారం సాయంత్రం రుషికొండ బీచ్‌లో ఒక మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతుని వద్ద లభించిన ఆధారాలను బట్టి అది హరీష్‌దిగా గుర్తించారు. అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

మద్రిపాలెం: విశాఖపట్నం స్పృహ సోషల్ రీసెర్చ్ ఫౌండేషన్, సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం చినగదిలి ప్రభుత్వ బాలుర వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్కడి బాలురకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథి 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఎన్జీవోస్ ఆర్థిక సాయంతో ఈ వసతి గృహాలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అనంతరం సనపల సూర్యనారాయణ(సూర్యం) వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు సనపల వరాహలక్ష్మీ నరసింహం అక్కడి విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సూరం రాజారావు, ఆదూరి శామ్యూల్ జాన్, వీరయ్య, సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య వ్యవస్థాపకుడు సనపల నారాయణ స్వామి, అబ్రహం పాల్గొన్నారు.



బాలుడికి బహుమతి అందిస్తున్న 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తదితరులు

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగన్'



ఎరుసుపేటలో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న చిల్ల హరి తదితరులు

తగరపువలస: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శుక్రవారం భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ ఎరుసుపేట గ్రామంలో జరిగింది. వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు చిల్ల హరి, గృహ సారథులు, కన్వీనర్లు కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు బాగున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 82960 82960 నంబరుకు తమ ఫోన్ల ద్వారా మిస్డ్ కాల్స్ చేసి తమ మద్దతు తెలియజేశారు. తమ ఇళ్లకు, ఫోన్లకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను ఉత్సాహంగా అంటించుకున్నారు.